# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 07- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 40 | పేజీలు 08 | వెల : 6/-


## రైతులకు అండగా ఉంటాం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వారిని ఆదుకుంటాం**

**కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**



**ఖమ్మం వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే**

**పాలేరులో ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వర్షాలు, వరదలకు పంటలు కోల్పోయిన రైతులకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం పరిసర ప్రాంతాల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. కూసుమంచి మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పంటలను పరిశీలించారు. ఆయన వెంట కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజరుకుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ ఆర్.రఘురాంరెడ్డి, అధికారులు ఉన్నారు. పాలేరు అలుగు ప్రాంతంలో వరదలకు దెబ్బతిన్న పంటలను, పొలాల్లో మేట వేసిన ఇసుకను పరిశీలించారు. అనంతరం మండలంలోని పాలేరు గ్రామంలోగల జవహార్ నవోదయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రులతో కలిసి తిలకించారు. రైతులతో మాట్లాడారు. వరదల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. వరదల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, గత రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని రైతులకు చేయించలేదని, ఆ పథకం రైతులకు వర్తింపజేసి ఉంటే ఈరోజు అది కొంత ఆసరాగా ఉండేదని అన్నారు. రైతులకు ఆర్థికంగా ఇంత నష్టం జరిగి ఉండేది కాదని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చిన విపత్తు నిధులను వాడుకోకుండా పక్కదారి పట్టించిందని ఆరోపించారు.

మిగతా 8లో..



# ఆపన్న హస్తమివ్వండి

- వరద నష్టం రూ.5438 కోట్లు ఏపీతో సమానంగా నిధులివ్వాలి
- విపత్తు నిధుల వినియోగ నిబంధనలు సడలించండి
- తక్షణ మరమ్మతులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి :
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం సంభవించిందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. తక్షణమే కేంద్ర నుంచి సాయం అందించాలని కోరారు. ఏపీతో సమానంగా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులను వాడుకునే విషయంలో ఉన్న నిబంధనలు సైతం సడలించాలని సూచించారు. అన్ని విభాగాలు క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయనీ, సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజరు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సీఎం వెంట ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరద నష్టాల తీవ్రతను సీఎం, కేంద్ర మంత్రులకు వివరించారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీ ప్రాణ నష్టం తప్పిందనీ, కానీ వరద నష్టం భారీగా జరిగిందని

మిగతా 8లో..

### శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" వినాయక చవితి శుభాకాంక్షలు

**→ సెలవు ←**

వినాయక చవితి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి శనివారం సెలవు. ఆదివారం పత్రిక వెలువడదు.. పునర్దర్శనం సోమవారం

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

### "టైమ్స్ ఆఫ్ వార్త" కథనానికి స్పందన



7లో..

## మూడు కమిషన్లకు చైర్మన్లు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

విద్యా, బిసి, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌లను ప్రభుత్వం నియమించింది. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళి, బిసి కమిషన్ చైర్మన్‌గా జి.నిరంజన్, రైతు కమిషన్ చైర్మన్‌గా కోదండరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆకునూ రి మురళి విద్యా కమిషన్ చైర్మన్‌గా రెండేళ్ల పాటు పదవి లో కొనసాగనున్నారు. అలాగే, బిసి కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, టి.సురేందర్, బాలలక్ష్మి, మెంబ ర్ సెక్రటరీగా బిసి సంక్షేమ శాఖ కమిషనర్ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా కోదండరెడ్డి రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## పిసిసి కొత్త సారథి

# మహేశ్‌కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మన కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఏఐసిసి ప్రకటించింది. ఈ విషయాన్ని శుక్రవారం ఏఐసిసి అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం మహేశ్‌కుమార్ గౌ డ్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఉన్నారు. తెలంగాణ పిసిసి పదవిని బిసిలకు ఇ వ్వాలని నిర్ణయించిన అధిష్టానం, ఇందుకోసం మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ పేర్లను పరిశీలించింది. వీరిరువురికి సంబంధించి పార్టీ కీలక నేతల నుంచి అభిప్రాయం తీసుకొని చివరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఖరారు చేసింది. రెండు వారాల క్రితమే ఈ ప్రక్రియ పూర్తి కాగా, శుక్రవారం అధికారిక ఉత్తర్వులను అధిష్టానం జారీ చేసింది. అయితే వివిధ సామాజిక కోణాల్లో అధ్యక్షుడి ఎంపికపై చర్చలు జరిగాయి. ఇటీవల ఏఐసిసి అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహు ల్ గాంధీలు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భ ట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలతో ఇ టీవల ఢిల్లీ వేదికగా ప్రత్యేకంగా చర్చించారు. ఈ చర్చలో బిసి సామాజిక వర్గానికి చెందిన నేతకు పి సిసి పదవిని కట్టబెట్టాలన్న తుది నిర్ణయానికి వచ్చి న ఎఐసిసి మహేశ్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించింది.

### మహేష్ కుమార్ గౌడ్ ప్రస్థానం

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్నగర్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. తొలిసారిగా 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. కానీ, ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2013 నుంచి 2014 వరకు గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశారు.

## బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత

**జిట్టా బాలకృష్ణ మరణం పట్ల పలువురు నేతలు సంతాపం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. సాయంత్రం 4 గంటలకు పట్టణ శివార్లలోని మగ్గంపల్లి రోడ్డులో ఉన్న తమ ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా జిట్టా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు..

### నేడు సాయంత్రం అంత్యక్రియలు..

జిట్టా బాలకృష్ణారెడ్డి అంతక్రియలు నేడు సాయంత్రం నిర్వహించనున్నారు. భువనగిరి శివారులోని మగ్దూంపల్లి దారిలో ఉన్న ఆయన వ్యవసాయ క్షేత్రం వద్ద అంతక్రియలు జరగనున్నాయి.

## నోట్లో పాముతో ఫోటోలకు ఫోజు.. ప్రాణాలు కోల్పోయిన యువకుడు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విష సర్పంతో విన్యాసం యువకుడి ప్రాణాలను బలి తీసుకున్నది. నాగుపామును పట్టిన తర్వాత.. ఫోటోలకు ఫోజు ఇచ్చేందుకు ఆ పాము తలను నోట్లో పెట్టుకున్నాడు ఓ యువకుడు. అయితే ఆ విన్యాసం కాస్త వికటించింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ లోని దేశాయిపేట గ్రామంలో ఈ ఘటన జరిగింది. పాములు పట్టే శివ ఆ పాము కాటుకు బలయ్యాడు. దేశాయిపేట గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలోకి దాదాపుగా 6 ఫీట్ల అడుగుల నాగుపాము వచ్చింది. దాన్ని గమనించిన స్థానికులు స్నేక్ క్యాచర్ శివకు సమాచారం అందించారు. నాగుపామును పట్టుకున్న శివ దానిని అలాగే నోట్లో పెట్టుకుని గ్రామస్థుల ముందు విన్యాసాలు చేశాడు. పాము తలను నోట్లో పెట్టుకుని ఫోటోలు దిగాడు. కొందరు దీన్ని వీడియో కూడా తీశారు. ఇంతలోనే ఆ పాము నోట్లోనే కాటు వేసినట్లు తెలిసింది. నోట్లో నాగుపాము తలను పెట్టుకొని సాహసాలు చేస్తున్న సమయంలో పాము కాటు వేసిన విషయాన్ని శివ గ్రహించలేకపోయాడు. ఇంటివద్ద అచేతనంగా పడి ఉన్న శివను గుర్తించి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను చెందినట్లు వైద్యులు తెలిపారు.

## బస్సు ట్రక్కు ఢీ.. 12 మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్‌లో శుక్రవారం జరిగిన ఘోర ప్రమాదంలో 12 మంది దుర్మరణం చెందారు. యుపి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు హత్రాస్ జిల్లాలో ఆగ్రా అలీఘడ్ హైవేపై వెళ్లుతుండగా ట్రక్కులోకి దూసుకువెళ్లింది, మినీట్రక్కులో వెళ్లుతున్న వారిలో 12 మంది చనిపోగా, 16 మంది గాయపడ్డారని జిల్లా అధికారులు తెలిపారు. సమీప బంధువు ఇంట్లో జరిగిన శ్రాద్ధంలో పాల్గొని వీరు ట్రక్కులో సొంత గ్రామం సెవాలాకు తిరిగి వస్తుండగా ఘటన జరిగింది.

TIMES OF VARTHA (07-09-2024)MAf_times of varha main (13-2).qxd 9/7/2024 6:39 AM Page 2



## అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వై అరుణ మాట్లాడుతూ గర్భిణీలు తల్లులు పిల్లలు అంగన్వాడీ కేంద్రం లో అందించే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహార లోపం ఉంటే అనారోగ్యాల పాలు అవుతారన్నారు. ఆరోగ్యం గా ఉండడానికి ప్రతిరోజు పాలు, గుడ్డు, ఆకుకూరలు ,పప్పు లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మేరీ , ఆశా కార్యకర్త సరిత, ఆయా విమల, తల్లులు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం, మాలోత్ తండా, రామచంద్రు తండాలలో మెడికల్ క్యాంప్‌లు..

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురి అయిన మన్నెగూడెం గ్రామంలో మెడికల్ ఆఫీసర్ డా.ప్రవీణ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. సుమారు 70 మంది రోగులను పరీక్షించి ఆర్‌డిటి(మలేరియా) టెస్టులు, డెంగ్యూ రాపిడ్ టెస్టులు చేసి, తగిన మందులు ఇవ్వడం జరిగింది. పరిశుభ్రమైన నీటిని తాగలని, లేదంటే డయేరియా, కలరా బారిన పడే ప్రమాదముందని, గ్రామ ప్రజలకు తగిన సూచనలు చేయడం జరిగింది. అదేవిదంగా ఉగ్గంపల్లె జీపీలోని మాలోతు తండా, చిన్న గుడూరు జీపిలోని రామచంద్రు తండలలో క్యాంపులు నిర్వహించి తగిన టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఇందులో ఎంఎల్‌హెచ్‌పి లు తార సుమలత, ఏఎన్ఎంశ్రీవాణి, పద్మ ,ఆశాలు పాల్గొనడం జరిగింది.

## రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు తిరిగి రుణాలు

### 22 మందికి కొత్తరుణాలు



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు, 22 మంది కొత్తసభ్యులకు, కొత్తరుణాలు మంజూరు కావడముతో,వారికి సొసైటీ ఛైర్మెన్ చెక్కులను అందజేశారు. మాక్లూర్ ప్రాథమిక సహకారం సంఘం నందు రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు, తిరిగి రూ.42,67,000లు అలాగే 22 మంది సభ్యులకు, రూ.12,22,000లు చెక్కులను మాక్లూర్ సొసైటీ ఛైర్మెన్ బూరోళ్ల అశోక్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో ఛైర్మెన్‌తో పాటు, సొసైటీ సెక్రెట్రి బి. ప్రవీణ్, సొసైటీ సిబ్బంది విజయ్, శంకర్ గౌడ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## కళాకారుడి కుటుంబాన్ని పరామర్శించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు, ప్రముఖ కళాకారుడు కందుకూరి గంగరాజు చారి (90) అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి,మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి, జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల కార్యదర్శి విసిగ్నాచారి, చారి, మండల నాయకులు తాటికొండ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎల్ విద్యుత్ కనెక్షన్ రషీద్ అందజేత..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలంలోని బోర్లాం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం బీపీఎల్ కుటుంబాలకు 938 రూపాయలకే విద్యుత్ కనెక్షన్ అందిస్తున్న రసీదును శుక్రవారం వినియోగదారురాలికి డివిజనల్ ఇంజనీర్ అధికారి గంగాధర్ అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రత విషయంలో వినియోగదారులు తగు జాగ్రత్తలువహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ గంగాధర్, ఏఈ అనిల్ కుమార్, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# శిల్పి దార్ల రాఘవేంద్ర చారిని వరించిన మహానంది జాతీయ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



శిల్పకళా రంగంలో అత్యద్భుత ప్రతిభ కనబరచి తన కళతో ఎన్నో కళాఖండాలను ఆవిష్కరించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన ప్రముఖ శిల్పి దార్ల రాఘవేంద్ర చారిని మహానంది జాతీయ అవార్డు వరించింది. ఈ సందర్భంగా తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ పురస్కార సన్మాన పత్రాల కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా మహానంది అవార్డును అందించి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గల ప్రముఖ ఆలయాల్లో దార్ల రాఘవేందర్ చారి తన హస్తకలతో రూపొందించిన వస్తువులె దర్శనమిస్తాయంటే అతిశయోక్తి కాదని అన్నారు. అతి చిన్న వయసులోనే హస్తకళలపై తాను పట్టు సాధించి అంచలంచెలుగా ఎదుగుతూ ప్రముఖ ఆలయాల్లో ధ్వజస్తంభాలు మకర తోరణాలు దేవుళ్ళ విగ్రహాలకు బంగారు వెండి తాపడాలు తొడుగులు వంటి ఎన్నో వస్తువులు ఆయన చేతిలో రూపుదిద్దుకున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శిల్పి హస్తకళా నిపుణులు దార్ల రాఘవేందర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి మారుమూల గ్రామానికి చెందిన తాను బీద కుటుంబంలో జన్మించానని, వంశపారంపర్యంగా వస్తున్న హస్తకలను వృత్తిగా మలచుకొని ఆ దిశగా హస్తకళలో రాణిస్తున్నానన్నారు. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి శ్రీ సీతారాముల వారికి ఆభరణాలను,వరంగల్ భద్రకాళి అమ్మవారికి భక్తులు కానుకలు సమర్పించే హుండీలు, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి శివుని యొక్క నాగాభరణాన్ని, ఏడుపాయల వనదుర్గ అమ్మవారికి వెండి తాపడాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారికి వెండి తొడుగులు, అయినవోలు మల్లన్న స్వామి గర్భాలయంలో ఇత్తడి తొడుగులతోపాటు,ఆలయంపై ప్రధాన శిఖరాన్ని ఆరునెలపాటు శ్రమించి రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం హైదరాబాదు ఉప్పల్ లో తన హస్తకళల సంస్థను నెలకొల్పి 10 మందికి జీవనోపాధి కల్పిస్తూనే హస్తకళలపై ఆసక్తి ఉన్న యువకులకు శిక్షణ అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుత కళాఖండాలు రూపొందిస్తానని అందుకు తెలంగాణ ప్రభుత్వం తన కళను గుర్తించాలన్నారు దార్ల రాఘవేందర్ చారి.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో ఇటీవల వరదలకు దెబ్బతిన్న వరి పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు పంపుతామని రైతులకు వ్యవసాయ అధికారులు హామీ ఇచ్చారు .కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే.అనిల్ కుమార్, నాగులవంచ వ్యవసాయ విస్తరణ అధికారిని కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు .

## కమ్యూనిటీ హాల్‌ను కూల్చిన కాంట్రాక్టర్లుపై చర్యలు తీసుకోవాలి

### ఎస్సి కాలనీ వాసుల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో గతంలో ఎస్‌సి(మాదిగ )కాలనీ కమ్యూనిటీ హాల్ ఉండేది. దీనిని కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకులు జెసిబి సహాయంతో కూల్చుటం జరిగింది. కమ్యూనిటీ హాల్ ను కూల్చే సమయంలో ఎస్‌సి కాలని సభ్యులు అడ్డుకొగ గ్రామ నాయకులు మీకు కమ్యూనిటీ హాల్ మంజూరు అయిందని చెప్పి, త్వరలోనే పనులు ప్రారంభం చేస్తామని చెప్పారని 3సంత్సరాలు గడిచిన కూడ ఇంతవరకు ఎలాంటి పనులు చేయలేదని ఎస్‌సి కాలని వాసులు అంటున్నారు. ఎస్‌సి కాలనీ కమ్యూనిటీ హాల్ కూల్చిన కాంట్రాక్టర్లు పై చర్యలు తీసుకోవాలని ఎస్‌సి కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఉన్నతఅధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం

### మానవత్వం చాటుకున్న మాతృదేవోభవ అనాధాశ్రమం

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



రిపోర్టర్ గజం శ్రవణ్ :యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన అంతటి స్వామి గౌడ్ లారీ డ్రైవర్ వృత్తిరీత్యా లారీ లోడు కాలి చేస్తున్న సమయంలో జెసిబి బోకెన్ పడి స్వామి పని చేస్తున్న సమయంలో రెండు కాళ్ళ మీద పడడంతో రెండు కాళ్లు విరిగిపోవడం జరిగింది,వారిని గుర్తించి మాతృదేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి వెంటనే స్పందించి స్వామిని పరామర్శించి క్వింటాల్ బియ్యం నిత్యవసర సరుకులను 5000 రూపాయలను వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలని ఉద్దేశంతో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నుండి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశాను ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి మా వంతుగా కృషి చేస్తూ వారికి అండగా నిలబడతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో గంగాపురం సాయి గౌడ్, అందే నరేష్ యాదవ్, బైకని నరేందర్ యాదవ్,మీనుగు రఘుపతి, చింతల సత్యనారాయణ,ఏనుగు రమేష్,గట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శాలివాహన( కుమ్మరి) వారు మొల్ల విగ్రహం కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెల్లి విరాళం అడుగగా మనసున్న మాహరాజు ఇచ్చిన మాట ప్రకారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈరోజు వారికి 100000 లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ ప్రాంతంలో అనేక స్వచ్ఛంద సంక్షేమ పేద కుటుంబాలకు అండగా నిలబడి చేయూతనిస్తున్న గొప్ప నాయకుడు రాజ్ గోపాల్ రెడ్డి అని కొనియాడారు. ఈ లక్ష రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, కొండ్రెడ్డి నరసింహ చేతుల మీదుగా శాలివాహన సంఘ సభ్యులకు అందజేశారు. శాలివాహన (కుమ్మరి) సంఘం వారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల యాదయ్య, కురుమిద్దె గోపాల్, జక్కలి విక్రమ్, రాచకొండ రమేష్ బాబు, ఉప్పరగొని యాదయ్య, రత్తిపెల్లి యాదయ్య, చిలువేరు కృష్ణ, చిలువేరు రమేష్( ఎల్ఐసి),యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, బోయిని నరసింహ, చిలువేరు శంకర్, శాలివాహన సంఘం అధ్యక్షులు – చిలువేరు నరసింహ, చిలువేరు అంజయ్య, చిలువేరు వీరేశం, కుమ్మర హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, తెలంగాణ బిక్షం, చిలువేరు బుగ్గ రాములు, బొడ్డు పెల్లి గాలయ్య, చిలువేరు చిన్న సోమయ్య, చిలువేరు శీను, చిలువేరు వెంకటేష్, చిలువేరు సైదులు,చిలువేరు శంకర్,బొడ్డు పెల్లి లోకనాథం, చిలువేరు బిక్షమయ్య శాలివాన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-09-2024)MAf_times of varha main (13-2).qxd 9/7/2024 6:39 AM Page 3



# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో, ప్రకృతి సిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమ లు నీటిలో వేగంగా కరిగి పోతాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి రసాయన లతో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరిగేందుకు చాలా సమయం పడుతుంది, ఆయా ప్రాంతాల్లో నీరు కలుషితం అవుతుంది. కాబట్టి పర్యావరణ హితమైన మట్టి గణపతి లనే పూజిద్దాం- ప్రకృతి ని కాపాడుకుందాం. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారు చేయించి సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న కాలనీవాసులకు, బస్తీ వాసులకు మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని సాయిబాబా చౌదరి నిర్వహిస్తన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పర్యావరణాన్ని కాపాడుతూ చక్కని వాతావరణంలో గణేష్ చవితి పండగను జరుపుకోవడం మంచి సాంప్రదాయమని తెలుపుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ గణపతిని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి కోరారు.

# ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వినాయక చవితి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో వెంకట్రావునగర్ కమ్యూనిటీ హాల్లో వినాయక మట్టి ప్రతిమలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినీ పూజించాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకు లను నీటిలో కలపడం వల్ల నీరు కలుషితం అవుతుందని దానివల్ల జలచారాలకే కాకుండా భవిష్యత్ తరాలకు ఎంతో చెడు చేసిన వాళ్ళమవుతామని. అందువల్లనే మట్టి గణపతిని పూజించి ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనా రాయణ పాల్గొన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన విడం వెంకటమ్మ కుమార్తె విడం అంజమ్మ గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రముఖ వ్యాపారవేత్త స్ఫూర్తి విద్యా సంస్థల ఛైర్మన్ రాపర్తి సురేష్ కుమార్ గౌడ్ వారి కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం. రాసాల వెంకటేశం. ఉప్పల శ్రీనివాస్. చెరుపల్లి లక్ష్మయ్య. గంజి వెంకటేశం. ఏలే ఉమా శంకర్. సుర పెల్లి గాలయ్య. కొలను కృష్ణ. మంజుల. తదితరులు పాల్గొన్నారు

# అంగన్‌వాడీ పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి

**ఐసీడీఎస్,ఏసీడీపీవో వెంకటరమణమ్మ**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్‌లో జిల్లా పట్టణ కేంద్రంలో పోషక మాసోత్సవంలో సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కౌమార దశ బాలికలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటరమణమ్మ సూపర్‌వైజర్లు జయంతి, విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీ, జంబికుంట కాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేకంగా నిర్వహించిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా కేంద్రాల్లో ముఖ్య అతిథులుగా ఏసీడీపీవో వెంకట రమణమ్మ, సూపర్ వైజర్లు జయంతి, విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ ఏసీడీపీవో వెంకట రమణమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ చిన్నారుల నుంచి గర్భిణులు, బాలింతలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తోందని... గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ఎన్నో సేవలందిస్తున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న వెంటనే వారికి పౌష్టికాహారం అందించడంతో పాటు కావాల్సిన సదుపాయాలు సైతం సమకూరుస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు శిరీష, అశ్విని, రేణుక, స్మరణ, మమత, శివరాణి, గుణశ్రీ, మమత, సిద్ధమ్మ, వినోద తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీకరం భక్తి ఛానల్ ప్రొప్రైటర్ రమణాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న అతి మహిమాన్వితమైన కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం తుర్కపల్లి వాస్తవ్యులు శ్రీకరం భక్తి టీవీ ఛానల్ ప్రొప్రైటర్ శ్రీ పత్తిపాటి రమణాకర్ శ్రీ స్వామివారిని అమ్మవాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ మోటుపల్లి పవనాచార్యులు వారికి వేద ఆశీర్వచనం చేసి మీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా శ్రీకరం భక్తి టీవీ ఛానల్ ప్రొప్రైటర్ రమణాకర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉన్న దేవాలయాన్ని సందర్శించడం చాలా ఆనందదాయకంగా ఉందని తిరుమల తిరుపతి లో ఈ స్వామివారిని దర్శించుకున్న అనుభూతి కలిగిందని తెలిపారు ఆలయ చరిత్రను త్వరలో శ్రీకరం డివోషనల్ టీవీ ఛానల్లో దేవాలయం సంబంధించిన డాక్యుమెంటరీని చిత్రీకరిస్తామని తెలియజేశారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాం..

**పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం.. : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పైత్ర గ్రామాల్లో సంబంధిత జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామ పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్లను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు.సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని మరియు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధులు దరి చేరమని చెప్పారు. వాతావరణంలో మార్పు వలన అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉన్నదని ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మూగ చెవిటి విద్యార్థుల మధ్య అనంతల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




పుట్టినరోజు పండుగే అందరికీ మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికీ అని ఏనాడో ఓ కవి అన్నారు. ప్రతి పుట్టినరోజు నాడు కేక్ కట్ చేసి స్నేహితుల మధ్య తాను ఒక్కడినే వేడుకలు జరుపుకోవడం కాదని,తన పుట్టినరోజు మరో వంద మందికి గుర్తుండేలా వినూత్నంగా జరుపుకోవాలని ఆలోచించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు హయత్ నగర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్.శుక్రవారం తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని మూగ చెవిటి విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న మోడల్ స్కూల్ ఫర్ ద డీఫ్ స్కూల్లో చిన్నారుల నడుమ ఆయన జన్మదిన వేడుకలను సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొర్రా జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అనంతల వెంకటేష్ గౌడ్, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు ఇతర స్టేషనరీ ఐటమ్స్ అందించడం జరిగింది.తన పుట్టినరోజు సందర్భంగా మోడల్ స్కూల్ ఫర్ ద డీప్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పుట్టినరోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోయి లక్షలాది రూపాయలు వృధా చేస్తున్న నేటి రోజుల్లో ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్ ను స్కూల్ టీచర్లు,సిబ్బంది అభినందించారు.ఈ సందర్భంగా అనంతల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మూగ చెవిటి కుంటి అనే లోపాలతో తాము ఉన్నామనే భావనను విద్యార్థులు తొలగించుకోవాలని, అంగవైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, అంగవైకల్యంతో జన్మించిన ఎందరో నేడు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారన్నారు. భవిష్యత్తులో దేశ చరిత్రను తిరగరాసే వ్యక్తిగా మీలో ఒకరు ఎదగరనే గ్యారెంటీ లేదని విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నూరిపోశారు.

# మున్నేరు వరద బాధితులకు అండగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మున్నేరు వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఖమ్మం డిఇ టెక్నికల్ నంబూరి రామారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొప్పారం, ధంసలాపురం కాలనీ గ్రామాలకు చెందిన వరద బాధితులకు ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నేరు వరద కారణంగా నష్టపోయిన బాధితులను అన్ని విధాల ఆదుకొని చేయూతను అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆపద సమయంలో ప్రతి ఒక్కరు మానవత్వాన్ని చాటుకొని నిరాశ్రయులైన వారిని తమ వంతు సాయం అందజేయాలని సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ పనిలో నిమగ్నమైన ఉండి కూడా వరద బాధితుల సహాయార్థం ఆహారాన్ని అందజేసిన డి ఈ కార్యాలయ సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ భవాని, జేఏవో కృపాకర్ రావు, సిబ్బంది హరిత, భవిత, ప్రీతి, స్వాతి పాల్గొన్నారు.

# మట్టితో చేసిన గణపతులను పూజించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులచే మట్టి గణపతి ప్రతిమలను తయారు చేయించారు. విద్యార్థులు ఉత్సాహంతో గణపతి ప్రతిమలను తయారు చేయడానికి బంక మట్టిని సేకరించి, గణపతి ప్రతిమలను అందంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అయ్యల సంతోష్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో మట్టితో చేసిన గణపతులనే వాడాలని తద్వారా, ప్రకృతి పర్యావరణానికి దోహద పడిన వాళ్ళు అవుతారని, రంగురంగులతో తయారుచేసిన గణపతి ప్రతిమలను వాడడం వల్ల నీటి కాలుష్యము, నేల కాలుష్యము జరిగే జీవకోటికి నష్టం కలిగించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చైతన్య, మౌనిక ,విద్యార్థులు, పాల్గొన్నారు.

# మట్టితో చేసిన గణపతులను వాడాలి

**రిపుల్స్ లర్నింగ్ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలోని రిపుల్స్ లర్నింగ్ క్యాంపస్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులచే మట్టి గణపతి ప్రతిమలను తయారు చేయించారు. విద్యార్థులు ఉత్సాహంతో గణపతి ప్రతిమలను తయారు చేయడానికి బంక మట్టిని సేకరించి, గణపతి ప్రతిమలను అందంగా తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో మట్టితో చేసిన గణపతులనే వాడాలని తద్వారా, ప్రకృతి పర్యావరణానికి దోహద పడిన వాళ్ళు అవుతారని, రంగురంగులతో తయారుచేసిన గణపతి ప్రతిమలను వాడడం వల్ల నీటి కాలుష్యము, నేల కాలుష్యము జరిగే జీవకోటికి నష్టం కలిగించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోచంపాడ్ బ్యాక్ వాటర్ ద్వారా పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు ఆయా గ్రామాల రైతులు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో ను రెంజల్ మండలంలోని కందకుర్తి, నీల, బోధన్ మండలంలోని బెక్నేల్లి, హంగర్గా గ్రామాల రైతులు మర్యాద పూర్వకంగా కలిశారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-09-2024


## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**ఎస్సై ఐలయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాయిస్ పొల్యూషన్ అండ్ కంట్రోల్ రూల్స్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిమజ్జనం రోజున కానీ ఎట్టి పరిస్థితులలో నిబంధనలను ఉల్లంఘించి ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలిగించువొద్దు అలాగే డిజెలను ఉపయోగించరాదు. ఒకవేళ ఇట్టి నిబంధనలు ఉల్లంఘించి శబ్ద కాలుష్యానికి పాల్పడి శాంతి భద్రతకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం డిజె ఉపయోగించిన వారి పైనయజమానుల పైన తగు చర్యలు తీసుకోబడతాయన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం- మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నిత్య పూజలు నిర్వహించాలని మెదక్ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకోని మట్టి వినాయకులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయం భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**సమాచార హక్కు వికాస సమితి**

**మెదక్ జిల్లా కాన్స్టిట్యూషన్ మెంబర్ బైండ్ల లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నియోజకవర్గం జిల్లా సమాచార హక్కు వికాస సమితి మెదక్ జిల్లా కాన్స్టి ట్యూషన్ మెంబర్ బైండ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా నియోజకవర్గ ప్రజలకూ వినాయక చవితిశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా నియోజకవర్గ ప్రజలు శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని జరుపుకునే క్రమంలో ఎటువంటి దుర్ఘటన సంఘటన జరగకుండా యువకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ వైర్లు సౌండ్ బాక్సు తదితర విషయంలో జాగ్రత్తగా ఉండాలని వినాయక చవితి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారుతూ వినాయక చవితి విశిష్టతను తెలియజేశారు. ఏ పని తలపెట్టిన వినాయకుని పూజతోనే మొదలు పెడతారు. విగ్నేశ్వరుడిని పూజించి పనిమొదలు పెడితే ఆ పని ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందని ప్రజల నమ్మకం. హిందువులు జరుపుకునే పండుగల్లో వినాయక చవితికి ఒకటి. ఈ వినాయక చవితిని 3 నుండి 11 రోజులవరకు వారి వారి స్తోమతను బట్టి జరుపుకుంటారు. కాగా వినాయక చవితి భాద్రపద మాసం లో వస్తుంది. అయితే మీరు ఎప్పుడైనా ఆలోచించారా వినాయక చవితి ఎప్పుడు బాధ్రపద మాసం అంటే ఆగష్టు- సెప్టెంబర్ నెల్లల్లోనే ఎందుకు జరుపుకుంటారో? దీని వెనక ఉన్న కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం మనలో చాలా మంది పాశ్చాత దేశాలను అనుసరిస్తూ మన సంప్రదాయాలను మరియు మనం పాటించే నియమాలను చాదస్తం అని కొట్టిపారేస్తున్నారు. కానీ మనం తెలుసుకుంటే మనం పూరివికులు పాటించే ప్రతి విషయం వెనక ఏదో ఒక సైన్స్ దాగి ఉంటుంది. ప్రస్తుతం మనం వినాయక చవితి గురించి చూదాం. వినాయాక చవితిని భాద్రపద మాసంలో వచ్చే మొదటి చవితి రోజు జరుపుకుంటారు. ఆ రోజు మట్టితో వినాయకుని ప్రతిమని చేస్తారు. అలానే పసుపు ముద్దని చేసి వినాయకుని ప్రతిమని ప్రతిష్టించిన చోటే ఉంచి పూజిస్తారు. వినాయకుని పూజకి 21 రకాల ఆకులని ఉపయోగిస్తారు. పూజ కి ఉపయోగించే ప్రతి ఆకు ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అలానే ఆవిరి పైన చేసే వంటకాలనే నైవేద్యంగా ఉపయోగిస్తారు. దీనికి కారణం భాద్రపద మాసం అంటే ఆగష్టు మరియు సెప్టెంబర్ లలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా జలుబు, జ్వరం లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయి. మరియు మనిషిలో వ్యాధి నిరోధక శక్తీ కూడా తగ్గుతుంది. అందుకే వినాయకుని పూజకు ఉపయోగించే పత్రిలో జిల్లేడు, తులసి, మొదలైన ఆకులు ఔషధంగా ఉపయోగపడతాయి. అలానే ఆవిరి పైన వండిన ఆహారాలు ప్రసాదంగా తీసుకోవడం వాళ్ళ జీర్ణ వ్యస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

## చల్మెడ అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ మహెూత్సవాలు..

**ఘనంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్లు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మడ గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను ఆయా అంగన్‌వాడీ సెంటర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో ఐసీడీఎస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు పౌష్టికాహారంపై మినిట్స్, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం, పాలు, గుడ్లు, చేపలు, మాంసం ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్లు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో మహిళా సాధికారిక గురించి మాట్లాడుతూ.. చైల్డ్ మ్యారేజ్, వరకట్న వేధింపులు, గృహహింస, సఖి సేవల గురించి వివరించారు. బాలికలకు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 181,1098,100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని సూచించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా .తల్లులందరికీ సరైన పోషకాహారం, సమతుల ఆహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్థాలు, తీవ్ర లోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు, మహిళలకు తెలిపారు. మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా మానసిక సమస్యలు ఉంటే14416 టోల్ ఫ్రీ కి కాల్ చేసి కౌన్సిలింగ్ సేవలు కూడా పొందవచ్చన్నారు అనంతరం గర్భిణీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకుంటామని... అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ప్రైమరీ స్కూల్ టీచర్లుఆయాలు,గ్రామ ప్రజలు,మహిళలు,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలి

**మండపాల ఏర్పాటులో పోలీస్ వారి సూచనలు పాటించాలి**

**జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించండి**

**జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. 7వ తేది నుండి జరగబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, ఈద్ - మిలాద్- ఉన్ -నబీ,ఇతర పండగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. ఒక మతాన్ని ఇంకో మతం వారు ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి ప్రశాంతమైన మెతుకు సీమగా పిలువబడుతున్న మెదక్ జిల్లాలో ఉన్నదని అది ఏంతో సంతోషకరమైన విషయం అని, ఈ అనవాయితీ నీ అలాగే కొనసాగించాలన్నారు. రానున్న రోజుల్లో జరిగే పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని తెలిపారు అనుమతీ పొందిన మండపాలకు నిమజ్జనం వరకు పోలీస్ వారి సహకారం ఉంటుందని, ఇదివరకే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పండగల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరుగుతుందన్నారు. రాత్రి సమయాలలో మండపాల దగ్గర తప్పని సరిగా నిర్వాహకులు ఉండాలని, గస్తీ పోలీసులు కూడా అక్కడకు వచ్చి చెక్ చెయ్యడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనం జిల్లా యంత్రాంగం సూచించిన ప్రదేశాలలో మాత్రమే జరుపాలని, నిమజ్జన ప్రదేశాలలో క్రెన్స్, బారికెడ్స్ వంటివి ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. పండుగల సమయంలో అక్కడక్కడా ఏమైనా చిన్న సంఘటనలు జరిగితే లోకల్ పోలీసుల దృష్టికి లేదా డయల్ -100 కు కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించాలని అన్నారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా వివిధ కులాల మత పెద్దలు, మసీదులు, దేవాలయాలు, చర్చ్ ల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు.గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https: //police portal. tspolice. gov. in/index.htm ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదని ఎస్పీ తెలిపారు. మండపాల ఏర్పాటులో పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**దేశంలో నంబర్ వన్‌గా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని తయారు చేయాలి**

**ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకునేలా చూడాలి**

**రెండుపడక గదుల ఇళ్లకేటాయింపును పునఃపరిశీలించి అర్హులకు అందేలా చూడాలి**

**వికలాంగులకు ఉపకరణాలు అందించాలి**

**మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



ప్రజల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించినజిల్లా అభివృద్ధిపై కో- ఆర్డినేషన్ మానిటరింగ్ సమావేశం (దిశ) సమావేశానికిఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డిఆర్‌డి ఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజా పయోగార్ధం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలన్నారు. యం.జి.యన్. ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు. జిల్లాలోఇప్పటి వరకు కేటాయించిన రెండు పడక గదులు అర్హులకు అందాయా సమీక్షించి అర్హులకు పట్టాలను అందించే పనులు చేపట్టాలన్నారు. నిర్మాణాలు పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న వాటిని అసలైన లబ్దిదారులకు అందించాలని సూచించారు. రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రోగులకు అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని, టి దయాగ్నోస్టిక్ కేంద్రాన్ని, ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నివేదిక అందించి కేంద్ర హెల్త్ సెక్రెటరీ గారిని సంప్రదించి శక్తి వంచన మేరకు కృషి చేస్తారని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు తెలిపారు. మెదక్ జిల్లా ఏర్పాటు అయిన తరువాత మొదటి దిశ మీటింగ్.. అని. 2013లో రామాలయం పక్కన ఉన్న స్కూల్ బిల్డింగ్ 10 గదులు కూలగొట్టలని తీర్మానం చేసిన వాటిని వెంటనే చర్యలు తీసుకోవాలి. మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సెయిల్ హెల్త్ కార్డు కోసం నర్సింగ్ మండలన్ని ఫైలాట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం. రైతుల సమస్యలు,ధరణి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారుల విషయంలోటెంపుల్ దగ్గర పది పిట్ల రోడ్ ఉన్నపుడు టెంపుల్ విషయంలో సానుకూలంగా వ్యవహరించాలన్నారు. మనఊరు- మనబడి కింద పూర్తయిన మనోహరబాద్ ,యవాపూర్ పాఠశాలలు క్షేత్రస్థాయిలో సందర్శిస్తానని చెప్పారు. మెదక్ మెడికల్ విషయంలో కాలేజి నివేదిక జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళిందనీరాష్ట్ర ప్రభుత్వం నుండి నివేదిక తీసుకొని త్వరలోనే కేంద్రం హెల్త్ సెక్రటరీ ని కలిసి వచ్చేలా చూస్తామని తెలిపారు. దివ్యాంగులకు సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి సర్టిఫికెట్ మంజూరు చేసి పరికరాలు మంజూరు చేయాలని చెప్పారు జిల్లాలో 118 సబ్ సెంటర్లు ఉన్నాయి. పని ప్రారంభం కానివి 39 ఉన్నాయి. మిగతావి ప్రాసెస్ లో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివరించగా పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ తుది రిపోర్ట్ ఇస్తే.మంత్రి దృష్టికి తీసుకుళ్ళి నిధులు తీసుకువస్తాం. అని చెప్పారు. మెదక్, నర్సాపూర్, మున్సిపాలిటీలో పబ్లిక్ టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి.. జన అవసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరుగుదొడ్లు కట్టాలి.. మండలానికి ఒక మరుగుదొడ్డి నిర్మించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రెండు నేషనల్ హైవే లు కలిసే బోధన్ చౌరస్తా వద్ద 150 ఫీట్ల చౌరస్తాను 100 ఫీట్లు ఎందుకు తగ్గిస్తున్నారు. ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ కూలీలు సరైన వేతనం రావడం లేదు..పిర్యాదులు వసుతున్నాయి. ఈ విషయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు కొత్త రేషన్ దుకాణాలు విషయంలో కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయా. అని సివిల్ సప్లై అధికారులు అడిగి తెలుసుకున్నారు. నర్సాపూర్ 500 ఇండ్లను 2బీ ఛ్ కే .. హౌసెస్ విషయంలో డ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించాలని పేర్కొన్నారు. 2014 నుండి 2024 వరకు 20 లక్షల వరకు మొక్కలు నాటారు... మొక్కలు నాటడంతోపాటు పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. మెదక్ స్టేడియం లో సింథటిక్ ట్రాక్.ఉంది ఇద్దరు కొచ్‌లుఉన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి స్టేడియం కట్టారు అథ్లాటిక్ అకాడమి లేక ఇబ్బంది పడుతున్నారని ఫుట్ బాల్ గ్రౌండ్ కోసం కృషి చేయాలిచెప్పారు. ఈ దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీ లో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు విషయంలో ప్రభుత్వ అర్హతలను మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ధరణి భూ సమస్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ద్వారా పరిక పరిష్కరిసున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డిఎస్‌సి తుది కీ విడుదల..

## త్వరలో ఫలితాలు

తెలంగాణ ఉపాధ్యాయ నియామక పరీక్ష(టిజి డిఎస్‌సి) 2024 తుది కీ విడుదలైంది. డిఎస్‌సి తుది కీ ఖరారైన నేపథ్యంలో త్వరలో డిఎస్‌సి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. డిఎస్‌సి మార్కులకు టెట్ మార్కులను కలిపి జిల్లాల వారీగా జనరల్ ర్యాంకు జాబితాను విడుదల చేస్తారు. అనంతరం రిజర్వేషన్ల ప్రకారం 1:3 నిష్పత్తిలో మెరిట్ జాబితాను వెల్లడిస్తారు. జిల్లా విద్యాధికారులు(డిఇఒ) ధ్రువపత్రాల పరిశీలన అనంతరం మెరిట్ ఉన్న వారికి నియామక ఉత్తర్వులు జారీ చేస్తారు.ఈ ఏడాది జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం డిఎస్‌సి పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఆగస్టు 13న డిఎస్‌సి రెస్పాన్స్ షీట్లు, ప్రిలిమినరీ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పరీక్షల ప్రశ్నలపై 28 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. ఆగస్టు 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అభ్యంతరాలను పాఠశాల విద్యాశాఖ ఆన్‌లైన్ ద్వారా స్వీకరించారు.అభ్యంతరాలను నిపుణులు పరిశీలించిన అనంతరం డిఎస్‌సి తుది కీ విద్యాశాఖ ఖరారు చేసింది. డిఎస్‌సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్‌సి పరీక్ష నిర్వహించారు.

TIMES OF VARTHA (07-09-2024)MAf_times of varha main (13-2).qxd 9/7/2024 6:39 AM Page 5



# పర్యావరణ పరిరక్షణకు రెవెన్యూ ఉద్యోగుల కృషి



## 15 ఏళ్లుగా మట్టి వినాయకుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పర్యావరణ పరిరక్షణ కోసం నిజామాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగులు తమదైన శైలిలో ఎంతో కృషి చేస్తున్నారు. గత పదిహేను ఏళ్లగా మట్టి వినాయకులను జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నారు. పీ వో పీ వినాయకులు, రంగు రంగుల వినాయకులను మత్రమే ఎంపిక చేసిన తరుణంలో మట్టి వినాయకులను కూడా రంగు రంగులుగా ఎంతో అందంగా ఉన్నావని తెలియజేస్తూ తమ వంతుగా మట్టి వినాయకుల ద్వారా ప్రజలను జాగృతం చేసింది వీరే. ' హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్' ఈ పేరు బహుశా ఎప్పుడో ఒకసారి ఏదో ఒక చోట వినే ఉంటారు. దీని వ్యవస్థాపక అధ్యక్షుడు రమణ్‌రెడ్డి. కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు కలిసి దీన్ని ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖలో ఎంతో బిజీబిజీగా ఉన్నప్పటికీ ఓ వైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు సామాజిక సేవ, పేదలకు అండగా నిలిచేందుకు ఈ హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ వేదికగా తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. గత పదిహేను ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని ఓ యజ్ఞంగా చేస్తున్నారు. అంతే కాకుండా తమ అసోసియేషన్ తరుపున పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఆర్థికంగా సాయపడుతూ వారికి అండగా నిలుస్తున్నారు. రక్తదాన శిబిరాలు నిర్విహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసేందుకు విరివిగా క్యాంపులు నిర్వహించి పలువురి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ఎవరో ఒకరు.. ఎపుడో ఒకప్పుడు.. అన్నట్టు ఒక్క అడుగుతో ఒక మంచి ఆలోచనతో ప్రారంభమైన ఈ మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం ఇప్పుడు విస్తరించింది. చాలా మంది ముందుకు వచ్చి తాము కూడా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభించారు. రెవెన్యూ ఉద్యోగులు ఎంతో బిజీగా ఉన్న ఇలా సామాజిక సేవలో మమేకం కావడం పట్ల ఉద్యోగులు ఎంతో సంతోషముగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిరణ్ లోకల్ బాడీస్, అడిషనల్ కలెక్టర్ అంకిత్, నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్, కలెక్టరేట్ ఏవో, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్, ఉపాధ్యక్షుడు భూపతి ప్రభు, శ్రీనివాసరావు, నార్త్ తహసిల్దార్ నాగర్జున, కలెక్టరేట్ ఉద్యోగులు సంతోష్, కృష్ణదత్తు, సహచర ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# తెలంగాణలో నంబర్ వన్‌గా బిజెపి సభ్యత్వాలు చేయాలి

## మెదక్ బిజెపి ఎం.పీ రఘునందన్ రావు




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంయుక్త మోర్చాల మెంబర్షిప్ వర్క్ షాప్ మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు హాజరు కావడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మరొకసారి నెంబర్ 1 గా ఉండే విధంగా సభ్యత్వాలు నమోదు చేయాలని తద్వారా గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరచాలని సూచించడం జరిగింది, ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎం.పీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ సభ్యత నమోదు చాలా సీరియస్‌గా తీసుకోవాలని తెలంగాణను భారతదేశంలో నంబర్ వన్ ఉండేవిధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని , ఈ సభ్యత నమోదు కార్యక్రమంతో పార్టీని సంస్థాగతంగా ఇంకా పటిష్టం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎంలన్ రెడ్డి, సి.ఛ్ శ్రీనివాస్, గోడ రాజేందర్ , జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కంటెస్టెడ్ పంజా విజయ్, జిల్లా మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, బెండవీన, రెడ్యానాయక్, మండల అధ్యక్షులు నాయన ప్రసాద్, రంజిత్ కుమార్, బి రాములు,ప్రభాకర్, సీనియర్ నాయకులు రాగి రాములు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దుప్పట్ల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మందేవ్ పల్లి గ్రామంలో అకాల వర్షం కారణంగా వరదలు రావడంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు టర్పాలిన్ కవర్లు, హైజిన్ కిట్లు, వంట సామాగ్రి ,దుప్పట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, అంజు, రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు డాక్టర్ కుమ్మరి నారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు

# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి కట్టుబడి ఉంది



బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు మల్యాల గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మౌలిక వసతులు కల్పించడంలో చిత్తశుద్ధితో పనిచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బహుజన అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు మల్యాల గోవర్ధన్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిజామాబాద్ నగరంలో ప్రజలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రభుత్వం కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండడం వల్ల త్వరితగతన సమస్యలు పరిష్కరించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ బహుజన కాలనీలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరడం వల్ల మల్యాల గోవర్ధన్ మున్సిపల్ అధికారులను సంప్రదించి ఇండ్లలోకి వరద నీళ్లు వెళ్లకుండా కాలనీలో కచ్చా నాళాలను తీయించారన్నారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. కాలని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పక్కా డ్రైనేజీని, సిసి రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు మారుతి, రిజ్వాన్, అలీ, మెహబూబ్, షాదుల్ ఖాన్, రజియా, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు తిరిగి రుణాలు



## 22 మందికి కొత్తరుణాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు, 22 మంది కొత్తసభ్యులకు, కొత్తరుణాలు మంజూరు కావడముతో,వారికి సొసైటీ చైర్మెన్ చెక్కులను అందజేశారు. మాక్లూర్ ప్రాథమిక సహకారం సంఘం నందు రుణమాఫీ అయిన 48 మంది సభ్యులకు,తిరిగి 42,67,000 రూపాయలు, అలాగే 22 మంది సభ్యులకు, 12,22,000 రూపాయలు చెక్కులను,మాక్లూర్ సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో ఛైర్మెన్ తో పాటు, సొసైటీ సెక్రెట్రి బి. ప్రవీణ్, సొసైటీ సిబ్బంది విజయ్, శంకర్ గౌడ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# సంగోజిపేట్ తండాలో వివాహిత ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని సంగోజిపేట్ తండా కు చెందిన భాగవత్ శిరీష శుక్రవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. లింగంపేట్ మండలానికి చెందిన శిరీష కు సంగోజిపేట్ తండా కు చెందిన నరేష్ తో ఇటీవల వివాహం జరిగి నట్లు తెలిసింది. సంఘటన స్థలానికి పట్టణ రూరల్ సిఐలు మున్నూరు కృష్ణ ,సంపంగి సత్యనారాయణ గౌడ్లు చేరుకొని ఎలాంటి గొడవలు కాకుండా పరిరక్షిస్తున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును కొనసాగిస్తుండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు ఆధ్వర్యంలో బర్కత్ పురలో గల కార్యాలయంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నేటి ప్రపంచంలో అత్యున్నత స్థానాలలో ఉన్న ప్రముఖ వ్యక్తులు అందరూ కూడా ఒక గురువు బోధనతోనే ఆ స్థాయికి చేరుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది గోపాల్ రెడ్డి హాజరై పురస్కార గ్రహీతలు వారి కుటుంబాలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో గురువు ఆవశ్యకత దిన దినాన పెరుగుతుందని, ఆధునిక ప్రపంచంలో అంతరించిపోతున్న నాటి కలలు కేవలం విద్యార్థులకు తిరిగి చెప్పే శక్తి గురువులదేనని అన్నారు. గురువులు నిరంతర శ్రమతో విద్యార్థులను తీర్చిదిద్దడంలో, వారికి చక్కటి జీవితాన్ని ప్రసాదించడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. తదనంతరం పట్టణంలోని ప్రముఖ ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి మేమెంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీతలు నీలిమ, శశిరేఖ, మధులత, ఆనంద్ కుమార్ ఉపాధ్యాయ, శ్రీనివాస్, శేఖర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సహాయ కార్యదర్శి ధీరజ్ రెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, కార్య నిర్వహణ అధికారి శ్రీరాంసోని, సభ్యులు చిలక ప్రకాష్, జ్ఞాన ప్రకాష్, రాజ్కుమార్ సుబేదార్, గోపాల్ సోని, శ్రీకాంత్ జవహర్, శ్యామ్ అగర్వాల్, జుగల్ జాజు, జితేంద్రమాలాని, సతీష్ షా, ఆకుల అశోక్, బాస ప్రకాష్, గోవింద్ జవహర్, మనోజ్ పటేల్, రామకృష్ణ, శ్రీనివాస్, ప్రసన్న కుమారి, సాగర్ మలాని, పురస్కార గ్రహీతల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిట్ట బాలకృష్ణారెడ్డి మూర్తి పట్ల సంతాపం



మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పోరం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నింగికెగిసిన ఉద్యమ శిఖరం జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో మల్లిదశ తెలంగాణ ఉద్యమకారుల పోరం ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ,రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు వ్యక్తం చేశారు .వారు లేని లోటును తట్టుకునే శక్తి యుక్తులు వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆ భగవంతుని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మల్లి దశ ఉద్యమకారుల పోరం ప్రతినిధులు ఉడుత గంగాధర్ గుప్తా ,దండు విజయ్ కుమార్, గంజి వార్ చందు ఎదుబాలే కృష్ణ ,బురిగారి మహేష్ కుమార్, సింగీత విజయ్ కుమార్, కాల్వ శ్యామ్, బాలాజీ, తదితరులు, పాల్గొన్నారు.

# స్కూల్‌లో అగ్ని ప్రమాదం..

## 17 మంది విద్యార్థులు మృతి

కెన్యాలో ఒక పాఠశాల డార్మిటరీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 17 మంది విద్యార్థులు హతులయ్యారని, మరి 13 మందికి తీవ్రంగా కాలిన గాయాలు అయ్యాయని పోలీసులు శుక్రవారం వెల్లడించారు. మృతుల సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నట్లు వారు తెలిపారు. నైయెరి కౌంటీలోని హిల్‌సైడ్ ఎందరషా ప్రాథమిక పాఠశాలలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదానికి కారణంపై దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీస్ శాఖ అధికార ప్రతినిధి రెసిలా ఒన్యాంగో చెప్పారు. 14 ఏళ్ల వయస్సు వరకు పిల్లలకు పాఠశాలలో బోధిస్తుంటారు. అగ్ని ప్రమాదానికి గురైన డార్మిటరీలో 150 మందికిపైగా బాలురు ఉన్నట్లు విద్యా మంత్రిత్వశాఖతో పాటు నైయెరి కౌంటీ కమిషనర్ పయస్ మురుగు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి ఆధ్వర్యంలో శుక్రవారం బోధన్ పట్టణంలోని అంకు టవర్స్ వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. పట్టణ ప్రజలు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విట్ఠల్,లయన్స్ గవర్నర్ లక్ష్మీ,మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్యా దాము, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, కాంగ్రెస్ డిసిసి డెలిగేట్ బి. గంగాశంకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ అచన్ పల్లి అధ్యక్ష, కార్యదర్శులు కే.రామకృష్ణ, చలసాని శ్రీకాంత్, ప్రోగ్రాం చైర్మన్ సత్యనారాయణ, లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు,చక్రవర్తి,శ్రీనివాస్ రావు, సాంబశివ రావు, గాంధీ, సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
07-09-2024




## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోర

బుస్సాపూర్ గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దివ్యాంగ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసినారు ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రి రమేష్ దివ్యంగా శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు దివ్యాంగుడైన మహేష్ చేస్తున్న సేవలకు పాఠశాల యాజమాన్యం విద్యార్థులకుచేస్తున్న సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మేందర్. గంగాధర్. రాజ్యలక్ష్మి. సుజాత .శారద. సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూరు మండలంలోని హుంస ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా డిప్యూటేషన్ పై వచ్చిన భౌతిక శాస్త్రం. ఉపాధ్యాయురాలు, ఆంగ్ల ఉపాధ్యాయులకు శుక్రవారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బోధన్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీఈఓ, ఎంఈఓకు గ్రామ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల చైర్మన్ రుక్మిణి, మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, గ్రామ పెద్దలు సమ్మె శంకర్, ఈరయ్యప్ప మహారాజు, మార్కాల్ శివకుమార్, నరేందర్, ప్రకాష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణేష్ చతుర్థి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖ సంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆశాభావం వెలిబుచ్చారు. పర్యావరణానికి హాని కలుగని విధంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

## చట్టం ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చట్టం మాసపత్రిక ప్రత్యేక సంచికను హైదరాబాద్‌లోని బూర్గుల రామక్రిష్ణ భవన్‌లోని మీడియా అకాడమీ కార్యాలయంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో విలువలకు ప్రాధాన్యమిస్తూ పత్రిక రంగంలో నెలకొన్న పోటీని తట్టుకొని చిన్న పత్రికలు కొనసాగడం అభినందనీయమని అన్నారు. ప్రజా సమస్యలకు చిత్రిక పడుతు ముందుకు సాగుతున్న చట్టం పత్రికాధిపతి సిరిగాద ప్రసాద్ ను ఆయన అబినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, రాష్ట్ర నాయకులు మాతంగి దాసు, వెంకటయ్య, టియూడబ్ల్యూజే ఐజేయు నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు సంజీవ్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యుడు చింతల గంగాదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రమోద్ గౌడ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, ఉపాధ్యక్షుడు జెట్టి గోవిందరాజు, అక్రిడిటేషన్ కమిటి సభ్యులు కొక్కు రవి, పాకాల నర్సింలు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుంకరి రాజేశ్, సంఘంకార్ ధనుంజయ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకత్వంలో నిజామాబాద్ జిల్లాకు ప్రాధాన్యత



**జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ రాష్ట్ర సభ్యునిగా నర్సయ్యకు అవకాశం**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్**

**సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అనుకూలం**

**మీడియా అకాడమి చైర్మెన్ కే. శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం కల్పిస్తూ రాష్ట్ర కమిటీ నాయకత్వం జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జిల్లాకు చెందిన బి. నర్సయ్యకు అవకాకాశం కల్పించింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ అధ్యక్షతన సీనియర్ జర్నలిస్టుల బృందం మర్యాద పూర్వకంగా రాష్ట్ర మీడియా ఆకాడమి చైర్మెన్ కే. శ్రీనివాస్ రెడ్డిని, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీని కలిసి సన్మానించారు. కన్వీనర్ గా ఎన్నిక అయిన నర్సయ్యను ఆకాడమి ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ ఆలీ సన్మానించారు. కొత్తగా ఎన్నిక అయిన నిజామాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా (తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోషియేషన్) అధ్యక్షుడు రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ ని సైతం ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సన్మానించారు. అనంతరం చట్టం పత్రిక ప్రత్యేక సంచికను మీడియా ఆకాడమి ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న ఖచ్చితమైన జర్నలిస్టులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు రావాలని, క్షేత్ర స్థాయిలో కొందరి డబ్బులకు కార్డులు అమ్మి అనర్హులకు ఇవ్వడాన్ని అడ్డుకోవాలని సూచించారు.

ఈ ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత మనదే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, ఆనారోగ్యాలతో చికిత్స పొందుతున్న జర్నలిస్టులకు మీడియా అకాడమి ద్వారా ఆర్థిక చేయూత ఇస్తున్నామని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో మరణించిన జర్నలిస్టులు నిజామాబాద్ నర్సింహాచారి, గంగాధర్ కోటగిరి, బోధన్ కు చెందిన మరో జర్నలిస్టు కుటుంబంతో పాటు అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎన్. శ్రీనివాస్, కబురు శ్రీనివాస్ లకు ఈనెల 8న చెక్కులు అందజేయనున్నట్లు తెలిపారు. సీఎం సభను విజయవంతం చేయాలి కే. విరహత్ అలీ టియుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఈనెల చివరి వారంలో హైదరాబాద్ లో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు అవుతున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారిలో జిల్లా కమిటీ బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. సభ్యుల ఎంపికలో జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిన వారికి అవకాశం ఇవ్వాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు బిపిఎల్ కోటాలో ఇవ్వాలని అందుకు ప్రత్యేక జీవో ఇవ్వాలని సీఎం ను కోరనున్నట్లు తెలిపారు. రూ. 10 లక్షలతో జర్నలిస్టులకు హెల్త్ కార్డులకు డిమాండ్ చేస్తున్నామని, అందుకే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనానికి సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు చింతల గంగాదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రమోద్ గౌడ్, కోశాధికారి సిరిగాద ప్రసాద్, ఆర్గనైజేషన్ కార్యదర్శి సంజీవరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, సీనియర్ ఫోటో జర్నలిస్టు గోవిందరాజు, సీనియర్ జర్నలిస్ట్ అక్రిడిటేషను కమిటీ సభ్యులు పాకాల నర్సింలు, లూకా రవికుమార్, జర్నలిస్టు కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌ల సంఘం కార్యవర్గం ఏర్పాటు



**అధ్యక్ష కార్యదర్శులుగా చిన్నయ్య, చంద్రవిటల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సంఘం కార్యవర్గమును ఎన్నుకున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు చిన్నయ్య తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా ఐలాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, ఉపాధ్యక్షునిగా నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా డిచ్పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర విట్టల్, సంయుక్త కార్యదర్శిగా మోర్తాడ్ జూనియర్ కళాశాల ప్రిన్సపాల్ బి. గంగాధర్, కోశాధికారిగా నిజామాబాద్ బాలుర (ఖిల్లా) కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఏ. కాలిక్, మహిళా ప్రతినిధిగా ఆర్మూర్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నుస్రత్ జహాన్, కార్యవర్గ సభ్యులుగా బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్, మాక్లూరు కళాశాల ప్రిన్సిపాల్ గంగారాం ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా భీమ్గల్ కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి వ్యవహరించారు.

## కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరని లోటు.. జిల్లా యువజన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి శుక్రవారం అకాల మరణం పొందారు. ఆయన మరణంపై యువజన జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ బొబ్బిలి నరసయ్య, నీరడి రవికుమార్ లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈమేరకు వారు ఓపత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణారెడ్డి హటాన్మరణం తమను ఎంతో కలతకు గురిచేసిందని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం యువతను చైతన్య పరచడంలో ఆయన సఫలీకృతులు అయ్యారని కొనియాడారు.ఆయన అకాల మరణం యావత్ తెలంగాణకు తీరని లోటని అన్నారు.జిల్లావాసులతో సత్సంబంధాలు కలిగివున్న ఆయన,అనేకమందికి ఆపద సమయంలో సహకారం అందించారని గుర్తు చేశారు. స్వరాష్ట్ర కాంక్షలు రగిల్చి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.ఫ్లోరైడ్ సమస్యతో కాళ్లు,చేతులు వంకర్లు తిరిగి జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న వారిని చూడలేక ఆయన సొంత ఖర్చుతో గ్రామాల్లో నెలకొల్పిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు నేటికి మనుగడలో ఉన్నాయంటే అది ఆయన కృషే అని కొనియాడారు. ఆయన కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రేస్ శ్రేణుల సంబురాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కాంగ్రేస్ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి.తెలంగాణా పీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్ నియమితులైన సందర్భంగా, మాక్లూర్ మండల కేంద్రంలో, కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు.బస్ స్టాండ్ సుభాష్ కూడలిలో, టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని శుభకాంక్షలు తెలుపుకొన్నారు. నిజామాబాద్ జిల్లావాసికి 4 వ తెలంగాణ పీసీసీ అధ్యక్షపదవిరావడం జిల్లాకే గర్వకారణమని,మాక్లూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్ అన్నారు.కార్యక్రమంలో లో అద్యక్షులు రవిప్రకాష్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్, జిల్లా ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి పీర్సింగ్, మీడియా ఇంచార్జ్ జైల్ సింగ్,వీడిసి అధ్యక్షులు నరేందర్,మాజీ సర్పంచ్ రాజు, హలీం, రామ గౌడ్, సుమన్ నాయక్,జాఫర్,లక్ష్మి నారాయణ,తడుగం మల్లయ్య,శేఖర్, సలీమ్,రాజు, ఆరీఫ్ అమ్రాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాలు జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 9న జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల తొమ్మిది నెలల పెండింగ్ బిల్లు లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తేవాలని చూస్తున్నా సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని, ఎన్నికల హామీలో భాగంగా పదివేల రూపాయల వేతనాన్ని అమలు చేయాలని, నిజాంబాద్ జిల్లాకు రావలసిన మూడు కోట్ల రూపాయల బకాయి బిల్లులు చెల్లించాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని, వంటగ్యాస్, కోడిగుడ్లు, నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెనూ ప్రకారం ఒక విద్యార్థికి 25




రూపాయల స్లాబ్ రేటును అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ నెల 9న పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర గల ధర్నా చౌక్ లో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యన భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, నాయకులు రాధా కుమార్, ఇమ్రాన్ అలీ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-09-2024)MAf_times of varha main (13-2).qxd 9/7/2024 6:39 AM Page 7





## స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పి.రాజలింగం తెలిపారు. మండల కేంద్రంలోని సిండికేట్ బ్యాంక్ ఎటిఎం వద్ద నేటి ఉదయం ఎనిమిది గంటలకు సుమారు 300 మట్టి వినాయకుని ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరము సంవత్సరము మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయించి ప్రజలకు ఉచితం గా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు పిఒపితో తయారైన విగ్రహాలను పూజించకుండా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించాలని ఆయన కోరారు. ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం గత 12 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగుతుందని తెలిపారు. అలాగే స్థానిక ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తమ సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు, మెర్సీ, నరసింహ రాజు, ఎస్ గంగాధర్, గంగారెడ్డి, కళాశంకర్,పాల్గొననున్నారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి హెూదా

### వెల్లడించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కే. సి. వేణుగోపాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి బిసిసి హెూదా దక్కింది. ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ అరంగేట్రం చేసిన మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం ఆయన ఉన్నత స్థాయికి చేరడం హర్షనీయం. ఆది నుంచి నేటి వరకు కాంగ్రెస్ జెండాను పట్టుకుని పార్టీ బలోపేతం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీలకు వెళ్లే ఆలోచన లేకుండా నికారతైన కాంగ్రెస్ నాయకుడిగా ఆయన కు పేరు ఉంది. ఆయన సిన్సియారిటీ, కమిట్మెంట్ను గుర్తించిన అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. సి. వేణుగోపాల్ వెల్లడించారు. ఇకనుంచి తక్షణమే ఆయన పిసిసి అధ్యక్షునిగా వ్యవహరించేందుకు ఉత్తరం జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ నాయకునిగా అనుభవమున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షునిగా నియామకం కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మా కూతురు రక్షిత మృతి పై విచారణ జరిపి న్యాయం చేయలి



### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన రక్షిత తండ్రి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

వ్యవసాయ పాలిటెక్నిక్ లో మొదటి సంవత్సరం చదువుతున్న మా కూతురు రక్షిత మృతిపై సమగ్ర విచారణ జరపాలని రక్షిత తండ్రి విష్ణు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రం అందజేశారు. రక్షిత కు న్యాయం చేయాలని పి డి ఎస్ యు, పి వై ఎల్, దర్మాసమాజ్ పార్టీ లతో కలిసి రక్షిత తండ్రి విష్ణు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న నా కూతురు రక్షిత మూడు రోజుల క్రితమే హాస్టల్ లో జాయిన్ చేశానని, శనివారం రోజున ఉదయం హాస్టల్ లో చనిపోయిందని, కళాశాల ప్రిన్సిపల్ మేము వచ్చేదాకా అపకుండా బోధన్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. హాస్టల్లో సీసీ కెమెరాలు చూపించలేదని, మా కూతురు ఆత్మహత్యకు పలు అనుమానాలకు దారితీసిందని, విద్యార్థులకు పాఠాలు చెప్పే అనేకమంది మహిళా లెక్చరర్స్ ఉండగా పురుషులనే ఎందుకు వార్డెన్ గా నియమించారని, లోపల ఏం జరిగిందో విషయాలను బయట చెప్పకుండా మొదటి సంవత్సరం విద్యార్థులను అదే రోజు ఇంటికి పంపించడం మరిన్ని అనుమానాలకు దారితీసిందని అన్నారు. కావున విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మా కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది సూరి, దర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్, విద్యార్థి సంఘల నాయకులు కార్తీక్, ప్రిన్స్, మహేష్, దేవిక, ప్రేమ్, మహేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జై బోలో గజానన్ మహరాజ్ కీ జై




### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం రేపటి భావి తరాలకు ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని బహుమతిగా ఇద్దాం అని నానుడితో రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు అధ్యక్షతన స్థానిక గాంధీ చౌక్ లో మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. గత దశాబ్ద కాలం పాటు నిజామాబాద్ పట్టణంలో ఎడతెరిపి లేకుండా పర్యావరణ పరిరక్షణకై క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ వినాయక ప్రతిమలను అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కార్య నిర్వహణ అధికారి వీరేంద్ర పరామర్, బాబురావు, జ్ఞాన ప్రకాష్, రాజ్కుమార్ సుబేదార్, సాగర్ మలాని, ఇందూరి శ్రీనివాస్, శ్రీకాంత్ జవహర్, జితేంద్రమాలాని తదితరులు పాల్గొన్నారు.

# "టైమ్స్ ఆఫ్ వార్త" కథనానికి స్పందన

## మినీ స్టేడియం గ్రౌండ్‌ను చదును చేయించిన అధికారులు






జనరల్ న్యూస్ GENERAL NEWS టైమ్స్ ఆఫ్ వార్త 7
పంట పొలమా..? క్రీడా మైదానమా..?

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

శుక్రవారం టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో ప్రచురించబడిన కథనానికి అధికారులు స్పందించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మినీ స్టేడియం మైదానం వర్షం కారణంగా చిత్తడిగా మారడమే కాకుండా పొలంలో దుక్కి దుండినట్లుగా తలపించిన దృశ్యాన్ని టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రిక ఫోకస్ చేసింది. "పంట పొలమా..? క్రీడా మైదానమా..? అనే శీర్షికన కథనం ప్రచురించబడిన విషయం విధితమే. దీంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శుక్రవారం ఉదయాన్నే మున్సిపల్ ట్రాక్టర్ ద్వారా మైదానాన్ని చదును చేయించారు. ఆడుకునేందుకు ఇబ్బందికరంగా ఉన్న ఈ మైదానాన్ని కొంతమేర అణువైన పరిస్థితిని నెలకొల్పారు. దీంతో పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందూర్ అర్బన్ గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారం



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ధన్ పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండో రోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది కలుగ కుంట పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్, విఠల్ గుప్తా ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం సైతం ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపాలకు సహకారం అందించడం జరిగిందన్నారు. హిందూ ధర్మ రక్షణ మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేసారు. మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మానుకోట ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో

## తెలంగాణ ఉద్యమకారుడు చిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణానికి చింతిస్తూ వినమ్ర నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేసి తన సొంత డబ్బులను వెచ్చించి తెలంగాణలోని యువతనంత ఏకం చేసి యువ తెలంగాణ పార్టీని స్థాపించిండు. ఫ్లోరైడ్ బాధితుల కోసం తన సొంత డబ్బులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటినందించిండు. ఇడ్లీ సాంబార్ లే కాదు మన తెలంగాణకు కూడా మక్క గారెలు మక్కగట్కా నాటుకోడికూర లాంటి కొన్ని వంటకాలు ఉన్నాయని ప్రపంచానికి తెలియ చేయాలనుకుని ముందుగా తన భువనగిరిలో తెలంగాణ వంటకాలు పేరుతో ఒక ఎగ్జిబిషన్ మొదలుపెట్టి నెక్లెస్ రోడ్ లో తెలంగాణ వంటకాలు పేరుతో ఒక రాష్ట్ర ప్రభుత్వం జరిగేలాగా కృషి చేసిండు. అన్ని పార్టీలు అతన్ని వాడుకున్నాయి తప్ప ఏ పార్టీ అతనికి న్యాయం చేయలేకపోయింది. ఏదో ఒక రోజు చట్టసభల్లో అడుగుపెడతాడు అనుకుంటే మాయదారి జబ్బు తనని ఇలా అర్ధాంతరంగా తీసుకెళ్లడం బాధాకరం.....అని ఉద్యమకారులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని మానుకోట ఉద్యమ కారుల జేఏసీ డిమాండ్ చేయాడం జరిగింది.ఈ కార్యక్రమం తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుడు చిత్తారి.సోమన్న. కమ్మగాని.కృష్ణమూర్తి గంధసిరి వేణు. గండి వీరేందర్ గౌడ్.నరేష్.కిరణ్.సాయి. వినేయ్. తదిరులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలుపుదాం.. నిరాశ్రయులకు సాయం చేద్దాం



### అమ్మని ఫౌండేషన్ చైర్ పర్సన్, అమ్మని మలుగు

### ఐదు రోజుల సేవా కార్యక్రమాలు... దాతల సాయం కీలకమైనది... అమ్మనీ ఫౌండేషన్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యాయి. దీంతో వేలమంది నిరాశ్రయులయ్యారు పంటలు మునిగిపోయాయి, చెరువులు కుంటలు ఏకమయ్యాయి, నదీనదాలు పరవళ్ళు తొక్కుతున్నాయి. ప్రకృతి చేసిన కన్నెర్ర ముందు మనిషి చిన్న బోయాడు. తాగునీటికి, ఆకలికి అలమటిస్తూ ఆపన్న హస్తం కోసం అన్నమో రామచంద్ర అంటూ నిరీక్షిస్తున్నారు. రండి చేయి చేయి కలుపుదాం తక్షణం ఆకలితో అలమటిస్తున్న వారికి పట్టెడన్నం పెట్టి ఆకలి తీరుద్దాం. హైదరాబాద్ నగరంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థగా ఎన్నో కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తున్న అమ్మని ఫౌండేషన్ అధినేత్రి అమ్మని మలుగు నేతృత్వంలో ఖమ్మం, విజయవాడ, మహబూబాబాద్ ప్రాంతాలలో వరద బాధితులకు సాయం అందించడానికి నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొందాం. నిరశ్రయులైన బాధితులకు చేయూతనందించి మానవత్వాన్ని, మనిషితనాన్ని కాపాడుకుందాం. బాధితులకు కావలసిన తక్షణ సహాయంగా బెడ్ షీట్లు, దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు ఇతర నిత్యవసరాలు వారికి అందేలా సహకరిద్దాం. ఇందు కొరకు అమ్మని ఫౌండేషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల రిలీఫ్ డ్రైవ్ కు కావలసిన సహాయం డబ్బు నిత్యవసర వస్తువులు సేవ రూపంలో అందిద్దామని అమ్మ నీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అమ్మనీ మలుగు పిలుపునిచ్చారు. మీ దాతృత్వాన్ని ధన వస్తు రూపంలోనూ అమ్మని ఫౌండేషన్కు అందించండి. మేము మరింతమంది నిరాశ్రయులకు తక్షణ అవసరాలు తీర్చడానికి సహకరించండి అని అమ్మని మలుగు విజ్ఞప్తి చేశారు. వీలైతే వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని చిన్న గణేష్ బొమ్మలను కూడా స్వీకరించి బాధితులకు అందజేద్దాం అది బాధితులకు ఆధ్యాత్మిక మద్దతును కలగజేస్తుంది.



## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు

### తెలియజేసిన బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రస్తుత టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించడం తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామం.ప్రస్తుత టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహేష్ కుమార్ గౌడ్ పార్టీకి చేసిన ఎనలేని సేవలకు అధిష్టానం తగిన గుర్తింపు ఇవ్వడం ఆనందదాయకం. మహేష్ కుమార్ గౌడ్, పార్టీని ముందుకు తీసుకు వెళ్తారనే దాంట్లో ఎలాంటి సందేహమూ లేదు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, కష్టపడి పని చేసే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తూ, మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 07-09-2024
8

## మహేష్ గౌడ్‌కు హార్దిక శుభాకాంక్షలు

**నూతనంగా పిసిసి అధ్యక్షులుగా నియమితులైనకాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మహేష్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసే అధిష్టానం మన్ననలు పొందారు. పార్టీ కోసం అధికారంలోకి రావడానికి మహేష్ గౌడ్ ఎంతో కృషి చేశారని సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పుడు మహేష్ గౌడ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేకూరుతుందని తెలిపారు.

## విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

**పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి కి పి.డి.ఎస్.యు. వినతి**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎల్.ఎల్.బి, డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థుల కు బ్యాక్ లాగ్ సబ్జెక్టులు వ్రాసుకునేందుకు తక్షణమే సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు కాకతీయ యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని కోరుతూ కె.యు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ... గతంలో కరోనా కంటే ముందు కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ, ఎల్.ఎల్.బి, ఇతర అన్ని కోర్సులలో ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు ఇబ్బంది కలగకుండా ఇన్స్టంట్, సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించాలని కోరారు. కాని కె.యు.అధికారులు గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణను రద్దు చేయడంతో విద్యార్థులు సంవత్సరాల తరబడి మళ్లీ సెమిస్టర్ వచ్చేంత వరకు ఎదురుచూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విలువైన సమయం వృధా కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని యూనివర్సిటీ అధికారులు సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు చొరవ చూపి, విద్యార్థులు పరీక్షలు వ్రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు సతీష్, కాకతీయ యూనివర్సిటీ నాయకులు శశి, పృధ్వి, శివ, సంగీత, అనూష, ప్రశాంత్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా

## ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : సీఐ ముత్తు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఓ సమావేశంలో సిఐ ముత్తు మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక పోలీసులాగా పని చేయాలని కోరారు. నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. మండప నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ వినాయక ఉత్సవాలను ఆహ్లాదకరంగా ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు. మండపాల వద్ద పూర్తి భాద్యత మండప నిర్వహకులదేనని తెలియజేశారు. అన్ని జాగ్రత్తలు పాటించి ఎవరి ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన భాద్యత కూడ వారిదేనని తెలిపారు. ఇక తమవంతుగా ప్రతి మండపం వద్ద పర్యవేక్షణ ఉంటుందని, సీసీ కెమారాల ద్వారా పరిరక్షణ కూడా ఉంటుందన్నారు...

## ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**కబ్జాదారుడు విలేకరులను బెదిరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే**

**ఖండించిన మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**

టైమ్స్ఆఫ్ వార్త -ఉమ్మడి వరంగల్ జిల్లా:



హన్మకొండ జిల్లాలో ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్న వ్యక్తులపై రెవిన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అద్యక్షులు మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని కబ్జాలను వెలుగులోకి తెస్తున్న విలేకరులను భూకబ్జాదారులు బెదిరింపులకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమన్నారు. తక్షణమే రెవిన్యూ అధికారులు స్పందించి, ప్రభుత్వ భూములకు బోర్డులు ఏర్పాటు చేసి స్వాదినం చేసుకోవాలన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సంఘం ఆద్వర్యంలో పోరాటానికి సిద్దపడతామని హెచ్చరించారు.

## అంగన్వాడీ సెంటర్లలలో పోషణ మాసం

టైమ్స్ఆఫ్వార్త-వర్ధన్నపేట:



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో పోషణ మాసం సందర్భంగా ఇల్లంద అంగన్వాడి సెంటర్ పోషకాహారంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, ఆరోగ్యంగా ఉంటారని అలాగే అన్ని రకాల పండ్లు, ఆకు కూరలు, కూరగాయలతో కూడిన ఆహారం తీసుకుంటే రక్తహీనతకు గురికాకుండా వుంటారని వివరించారు. పిల్లలకు పుట్టినప్పటి నుండి 6 నేలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇయ్యాలి. ఆ తరువాత తల్లి పాలతో అనుబంధ ఆహారం ఇవ్వలని తెలిపారు. ప్రతి నెల పిల్లలను ఖచ్చితంగా బరువు, ఎత్తు చూపించుకోవాలి. పిల్లల పేరుగుదల పర్యవేక్షణ ఎలా ఉందో తల్లులకు వివరించి చెప్పి, ఆ పిల్లవాడి బరువు సరిగ్గా ఉంటే బాలవృతం, బరువు తక్కువగా వుండి ఎస్ఏఎం, ఎంఏఎంలో బాలమృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ కేడాల చంద్రకళ, పల్లె దవాఖాన డాక్టర్లు సురేష్, కమల్ కిషోర్, ఏఎన్ఎం సరోజ, అపరంజి, అంగన్వాడి టీచర్లు మాధవి, భాగ్యలక్ష్మి, భారతి, ఆయలు, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో కూచిపూడి నాట్య కళానిధి డాన్స్ క్లాసులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

కూచిపూడి నాట్య రంగంలో అత్యద్భుత ప్రతిభ కనబరచి పలువురు ప్రముఖుల చేత అవార్డులు ప్రశంసలు అందుకున్న ప్రముఖ కూచిపూడి నాట్య కళాకారిణి బత్తిన బిందు శ్రీ ఆధ్వర్యంలో సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ,హుడా పార్క్,వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ లో కూచిపూడి నాట్య కళానిధి డ్యాన్స్ క్లాసులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా బత్తిన బిందు శ్రీ మాట్లాడుతూ కళా రంగంలో నాట్య కళకు ఉన్న ప్రత్యేకత వేరని ఎందరో నేడు నాట్య కళా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారన్నారు.తమ కూచిపూడి నాట్య కళానిధి సంస్థలో అన్ని వయస్సుల వారికి కూచిపూడి నాట్యకళలో శిక్షణ అందించి నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తమ సంస్థలో ఆన్లైన్ ఆఫ్ లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన వారు మరిన్ని వివరాలకు 9848310338 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-వరంగల్



నగరంలోని రంగసాయిపేటలో పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలంతా కూడా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మాత్యులు కొండ సురేఖ మురళీధర్ రావు సహకారంతో అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను శుక్రవారం 42వ డివిజన్ రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో గోపాల నవీన్ రాజ్, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు సాంబేశం, నాయకులు, కార్యకర్తలతో కలిసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు మట్టి గణపతి విగ్రహాలను అందిస్తున్నారని అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు మన డివిజన్ కు 1500 మట్టి గణపతి విగ్రహాలను పంపించారని తెలిపారు. మన డివిజన్లోని ప్రజలందరూ కూడా ఈ మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పొందాలని కోరారు. మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడంలో మన డివిజన్ ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలు కావలసినవారు శుక్రవారం రోజున మరియు శనివారం రోజున ఉదయం వరకు మహిళా స్వశక్తి భవన్ కు వచ్చి ఉచితంగా తీసుకువెళ్లాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కెడల పద్మ మాట్లాడుతూ మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ గారు పంపించిన మట్టి గణపతులను మన డివిజన్ లోని ప్రజలందరూ ఏర్పాటు చేసుకుని పూజించాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, మెప్మా సీ.వో ప్రవీణ్, అర్బన్ నాయకులు తోట హరీష్, వేణుగోపాల్, నాయకులు ముత్తినేని రామమూర్తి, దామెరకొండ కరుణాకర్, పోశాల మల్లికార్జున్, కర్ర కుమార్, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, అవునూరి కుమార్, పాలకుర్తి సుమన్ గౌడ్, బండ్ల ప్రవీణ్, మజ్జిగ తిరుమల్, ఆవునూరి కుమార్, శంకేసి అనిల్, మునుకుంట్ల చంద్రమౌళి, జింక రమేష్, పోశాల మల్లికార్జున్, బైరి రామేశ్వర్, అనుమాండ్ల రమేష్, ఎండి బషీర్, రోడ్డ రంజిత్, అవునురి రవి, గౌడ సాంబయ్య, కంచ మల్లయ్య, వలుపదాసు కృష్ణ, వనం వేణు, ఆడెపు రఘు, కత్తెరపల్లి వేణు, సోమలక్ష్మి, మునుకుంట్ల విజయ, విలాసాగరం సంధ్య, బోల్లికొండ విజయలక్ష్మి, కానుగంటి పద్మ, వనం లావణ్య, హేమలత, బజ్జూరి రేణుక, మెప్మాకు చెందిన ఆర్పిలు బక్కి రమాదేవి, ఏలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, మహేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో పోషక వారోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి ఏడవ సెంటర్లో ఈరోజు పోషక మాసం ఆరో రోజు పోషక వారోసాల పోషణ యొక్క ప్రాముఖ్యత గురించి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగమణి మరియు తల్లులు బాలింతలు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గుండెల రాయుడు

టైమ్స్ఆఫ్ వార్త-హైదరాబాద్:



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, గుండెల రాయుడుకు హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులుకు, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుండెల రాయుడు మాట్లాడుతూ... సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కుచట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, బత్తుల మహేష్ గౌడ్, మాదగోని శ్రీనివాస్ గౌడ్, బోధాస్ రాజు, జి.భానుప్రసాద్, ఎండి మున్నా, రింగు ధీరజ్, కొమ్ము రాజు, పందుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతులను ఆదుకుంటాయని భరోసా కల్పించారు. తాను రాజకీయాలు చేయడానికి రాలేదన్నారు. రైతుల కోసమే వచ్చానన్నారు. నష్టాన్ని తెలుసుకునేందుకే ప్రధాని మోడీ తనను పంపారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిలాన్, డీఏవోలు పుల్లయ్య, విజయనిర్మల, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ శ్రీజా, ఐబీ సీఈ విద్యాసాగర్, ఈఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, కూసుమంచి ఏడీఏ సరిత, ఏఓ వాణి, కాంగ్రెస్ నాయకలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తమివ్వండి

(మొదటి పేజీ తరువాయి)..

సీఎం చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని దశ్యాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తోపాటు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మంత్రులకు చూపించారు. ఒకే రోజులో అంచనాకు మించిన వర్షం పడటంతో ప్రధాన రహదారులతో పాటు రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు చాలాచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయనీ, రాకపోకలు స్తంభించాయని గుర్తుచేశారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలో కట్ట కొట్టుకుపోవటంతో వేలాడుతున్న రైల్వే ట్రాక్ పరిస్థితిని, రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయారనీ, ఇప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందనీ, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెగిన చెరువులు, కుంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల తాత్కాలిక మరమ్మతులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. వీటిని శాశ్వతంగా పునరుద్ధరించే పనులకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న నిబంధనలను వెంటనే కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో 50 శాతం ఉపయోగిస్తే.. ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకునేలా గతంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉండేదనీ, 2021 వరకు ఇదే విధానం అమల్లో ఉందన్నారు. కాగా ఇప్పుడు వంద శాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించడం సరికాదన్నారు. గతంలో ఉన్నట్టుగా ఈ నిబంధనను మార్చాలని కోరారు. వరద బాధిత ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులు, శాశ్వత పునరుద్ధరణ పనులకు అంశాల వారీగా నిర్దేశించిన యూనిట్ రేట్లను కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వరదలతో దెబ్బతిన్న చెరువులు, కుంటల తక్షణ మరమ్మతులకు కనీసం రూ.60 కోట్లు అవసరమవుతాయనీ, ఇప్పుడున్న నిర్ణీత రేట్ల ప్రకారం రూ.4 కోట్లు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ లోనూ భారీ నష్టం జరిగిందనీ, రాష్ట్రంలో ఎక్కువగా వరద నష్టం సంభవించిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు ఏపీకి సమీపంలోనే ఉన్నాయన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066